# Sr. Inter Commerce Model Paper

**Time: 3 Hours** **Max. Marks: 100**

**Part – I (Marks – 50)**

## Section – A

**Answer Any Two of the following Questions not exceeding 40 lines each. 2 × 10 = 20**

1. బ్యాంకింగ్‌ను నిర్వచించి, బ్యాంకింగ్ విధులను వివరించండి.

2. స్టాక్ ఎక్స్ఛేంజ్ అంటే ఏమిటి? దాని విధులను వివరించండి.

3. వినియోగదారు రక్షణ చట్టం–1986లో వినియోగదారులకు అందుబాటులో ఉన్న వివాదాల పరిష్కార యంత్రాంగాన్ని వివరించండి.

## Section – B

**Answer Any Four of the following Questions not exceeding 20 lines each. 4 × 5 = 20**

4. ఎంట్రప్రెన్యూర్ లక్షణాలను వివరించండి.

5. వివిధ రకాల ఎంట్రప్రెన్యూర్ల గురించి రాయండి.

6. స్వదేశీ, విదేశీ వర్తకాల మధ్య భేదాలను తెలపండి.

7. సెజ్ అంటే ఏమిటి? వాటి ఉపయోగాలను వివరించండి.

8. బీమా సూత్రాలను చర్చించండి.

9. ప్రైమరీ, సెకండరీ మార్కెట్ల మధ్య తేడాలను రాయండి.

## Section – C

**Answer Any Five of the following Questions not exceeding 5 lines each. 5 × 2 = 10**

10. ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను నిర్వచించండి.

11. ఎంట్రప్రెన్యూర్ అర్థాన్ని తెలపండి.

12. టోకు వర్తకుడు అంటే ఎవరు?

13. జాతీయ రహదారి

14. ATM

14. ఏటీఎం

15. సెన్సెక్స్ అంటే ఏమిటి?

16. డీమెటీరియలైజేషన్

17. మహాత్మాగాంధీ దృష్టిలో వినియోగదారుడంటే ఎవరు?

**Part – II (Marks – 50)**

**Section – D**

**Answer the following Question.** **1 × 20= 20**

18. The Balance Sheet of Vijaya and Swarna as on 31.12.2015 is as follows.

31.12.2015 నాటికి విజయ, స్వర్ణ ఆస్తి, అప్పుల పట్టిక కింది విధంగా ఉంది.

**Balance Sheet (ఆస్తి, అప్పుల పట్టిక)**

| Liabilities అప్పులు | Amount మొత్తం(₹) | Assets ఆస్తులు | Amount మొత్తం(₹) |
|---|---|---|---|
| Creditors రుణదాతలు | 3,50,000 | Cash at Bank బ్యాంకులో నగదు | 3,00,000 |
| General Reserve సాధారణ రిజర్వు | 1,00,000 | Debtors రుణగ్రస్థులు | 2,00,000 |
| **Capitals: మూలధనం:** | | Stock సరకు | 1,50,000 |
| Vijaya విజయ | 3,00,000 | Land & Buildings భూమి, భవనాలు | 2,00,000 |
| Swarna స్వర్ణ | 2,00,000 | Furniture ఫర్నీచర్ | 1,00,000 |
| | 9,50,000 | | 9,50,000 |

They have agreed to admit Venkat in to partnership under the following conditions on the above date. (పై తేదీన వారు, కింది షరతులతో వెంకట్‌ను భాగస్వామ్యంలోకి చేర్చేందుకు అంగీకరించారు)

a) Venkat has to bring a capital of Rs. 2,00,000/- for his 1/5th Share in future profits and losses.

వెంకట్ 1/5 వంతు వాటాకుగాను రూ. 2,00,000 మూలధనంగా తీసుకురావాలి.

b) Depreciation on Furniture and Stock is 10%.

సరకు, ఫర్నీచర్‌లపై పది శాతం తరుగుదల లెక్కించాలి.

c) రాని, సంశయాత్మక బాకీల నిధిని 5 శాతం ఏర్పాటు చేయాలి.

d) భూమి, భవనాల విలువను రూ. 2,40,000లకు పెంచాలి.

e) సంస్థ గుడ్‌విల్‌ను రూ.80,000గా లెక్కించాలి.

f) అవసరమైన ఆవర్జా ఖాతాలను, కొత్త సంస్థ ఆస్తి అప్పుల పట్టికను తయారు చేయండి.

## Section – E

**Answer Any One of the following.** **1×10=10**

19.శ్రీనగర్‌లోని శిరీష రూ.30,000 సరకును కన్సైన్‌మెంట్‌పై లక్నోలోని లక్ష్మికి పంపింది. బండి కూలి, ఇతర ఖర్చులు శిరీష రూ. 2,000 చెల్లించింది. కింది వివరాలతో లక్ష్మి అమ్మకాల నివేదికను పంపింది.

a) ½ వ వంతు సరకును రూ. 22,000లకు అమ్మింది.

b) లక్ష్మి రూ. 1200 ఖర్చులను చెల్లించింది.

c) లక్ష్మికి ఐదు శాతం కమిషన్ ఇవ్వాలి.

Prepare necessary ledger accounts in the books of consignor.

కన్సైనర్ పుస్తకాల్లో అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

20.కింద ఇచ్చిన వసూళ్లు, చెల్లింపుల ఖాతా నుంచి 31.12.2015 తేదీతో అంతమయ్యే సంవత్సరానికి అమరావతి స్పోర్ట్స్ క్లబ్ వారి ఆదాయ వ్యయాల ఖాతాను తయారు చేయండి.

**Receipts and Payments A/c (వసూళ్లు చెల్లింపుల ఖాతా)**

| Receipts<br>వసూళ్లు | Amount<br>మొత్తం(₹) | Payments<br>చెల్లింపులు | Amount<br>మొత్తం(₹) |
|---|---|---|---|
| To Donations<br>విరాళాలు | 25,000 | By Buildings<br>భవనాలు | 20,000 |
| To Entrance Fee<br>ప్రవేశ రుసుం | 2000 | By Tournament Expenses<br>టోర్నమెంట్ ఖర్చులు | 450 |
| To Tournament Fund<br>టోర్నమెంట్ నిధి | 5000 | By Furniture<br>ఫర్నీచర్ | 1050 |
| To Subscriptions<br>(Includes Rs 50 for 2016)<br>చందాలు<br>(2016 ప్రకారం రూ.50తో కలిపి) | 1600 | By Salaries<br>జీతాలు | 900 |
| | | By Cricket expenses<br>క్రికెట్ ఖర్చులు | 570 |
| To Rent<br>అద్దె | 50 | By insurance<br>బీమా | 180 |
| To other receipts<br>ఇతర వసూళ్లు | 350 | By Garden expenses<br>తోట పని | 300 |
| To Cricket Fees<br>క్రికెట్ రుసుం | 200 | By Govt. Bonds<br>ప్రభుత్వ బాండ్లు | 9000 |
| | | By Balance c/d<br>తేల్చిన నిల్వ | 1750 |
| | 34200 | | 34200 |

Additional information (అదనపు సమాచారం):

a) 2015కి చెల్లించాల్సిన చందాలు రూ. 300

b) చెల్లించాల్సిన జీతాలు రూ. 85.

c) ½ of the entrance fee is to be capitalized

ప్రవేశ రుసుంలో సగం మూలధనీకరించాలి.

d) ముందుగా చెల్లించిన బీమా రూ. 45.

## Section – F

**Answer Any Two of the following.** **2 × 5 = 10**

21. 2015 జనవరి 1న విజయ రూ. 8000ల విలువైన సరకును అరువుపై సుగుణకు అమ్మి, మూడు నెలల బిల్లు రాసింది. సుగుణ దాన్ని అంగీకరించి, విజయకు పంపింది. విజయ వెంటనే ఆ బిల్లును తన బ్యాంకులో సంవత్సరానికి 12 శాతం చొప్పున డిస్కౌంట్ చేసుకుంది. గడువు తేదీన బిల్లు అనాదరణ చెందింది. కర్త పుస్తకాల్లో చిట్టాపద్దులు రాయండి.

22. 01.1.2012న ఒక కంపెనీ ఒక పాత యంత్రాన్ని రూ. 90,000లకు కొని, మరమ్మతులకు 10,000లు ఖర్చు చేసింది. తరుగుదలను సంవత్సరానికి 10 శాతం చొప్పున స్థిర వాయిదాల పద్ధతిపై లెక్కించాలి. 01.7.2015న ఆ యంత్రాన్ని రూ. 60,000లకు అమ్మారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31తో పుస్తకాలు ముగిస్తారని భావించి యంత్రం ఖాతాను తయారు చేసి, యంత్రం అమ్మకంపై లాభం లేదా నష్టాన్ని కనుక్కోండి.

23. శైలజ లిమిటెడ్ అనే సంస్థ 20,000ల వాటాలను ఒక్కొక్కటి రూ. 100 చొప్పున సబ్‌స్క్రిప్షన్ కోసం జారీ చేసింది. దరఖాస్తుతోపాటు వాటాకు రూ. 30 చొప్పున, కేటాయింపు రోజు వాటాకు రూ. 50 చొప్పున, మిగిలిన రూ. 20లను మొదటి, చివరి పిలుపు మొత్తంగా చెల్లించాలి. రావాల్సిన మొత్తం అంతా వచ్చింది. కంపెనీ పుస్తకాల్లో చిట్టాపద్దులు రాయండి.

24. అజయ్ కుమార్ తన పుస్తకాలను ఒంటి పద్దు విధానంలో నిర్వహిస్తాడు. అతడు కింది వివరాలను తెలిపాడు.

| | |
|---|---|
| Capital on 01.04.2013<br>(01.04.2013 నాటి మూలధనం) | Rs. 19,000 |
| Capital on 31.03.2014<br>(31.03.2014 నాటి మూలధనం) | Rs. 22,000 |
| Drawings during the year<br>(సంవత్సరంలోని సొంత వాడకాలు) | Rs. 7,000 |
| Additional capital Introduced during the year | Rs. 4,000 |

(సంవత్సరంలో ప్రవేశ పెట్టిన అదనపు మూలధనం)

You are required to calculate the profit or loss.

లాభం లేదా నష్టాన్ని లెక్కించండి.

## Section – G

**Answer Any Five of the following Questions.** **5 × 2 = 10**

25.బిల్లుకు ఉన్న పార్టీలను పేర్కొనండి.

26.తరుగుదల అంటే ఏమిటి?

27. అమ్మకాల నివేదిక అంటే ఏమిటి?

28. వారసత్వాలు అంటే ఏమిటి?

29. 'P', 'Q' లు 3 : 2 నిష్పత్తిలో లాభ నష్టాలు పంచుకుంటున్న భాగస్థులు. వారు 'R' కు భవిష్యత్తు లాభ నష్టాల్లో 1/5 వంతు వాటా ఇచ్చి సంస్థలో చేర్చుకోవడానికి అంగీకరించారు. కొత్త లాభనష్టాల నిష్పత్తిని లెక్కించండి.

30.అధీకృత మూలధనం అంటే ఏమిటి?

31. కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ అంటే ఏమిటి?

32. కింద తెలిపిన వివరాలతో లాభం లేదా నష్టాన్ని లెక్కించండి.

Capital at beginning of the year Rs. 60,000

సంవత్సరంలో ప్రారంభ మూలధనం

Capital at the end of the year Rs. 67,500

సంవత్సరంలో ముగింపు మూలధనం

sakshieducation.com